Reg. No. M. 2580.
To
M. R. Ry.

సంవత్సర చందా రు.




నెల్లూరుజిల్లా జమీందారీరైతు సంఘ పక్షమున ప్రకటింపబడు వారపత్రిక.

సంపుటము॥ ౧. శనివారము. 5-9-1931. నెల్లూరు. సంచిక ౨౨.

# ఎస్టేట్సు ల్యాండు ఆక్టు సవరణ చట్టము.

## రైతుల స్థితి నింకను దుర్భర మొనర్చుచున్నది.

### జమీందారీ రైతు సంఘమువారి తీవ్ర విమర్శనము.

ఈ రాష్ట్రమున సాగగు 270 లక్షల యకరములలో 190 లక్షలు జమీందారుల క్రిందనున్నవి. రైతుకు శాశ్వతపు హక్కు పట్టి బూటకముగా నున్నది. కొన్ని సందర్భములలో శిస్తు నాటికి 200 వంతున హెచ్చింపబడినది. మరవస్తు విషయములందు రైతుకు మంచి హామీ లేదు. అడవులలోని ఆకుల ఎరువుగా నుపయోగించిన క్రొత్త పన్నులు చెల్లించ వలెను. కొన్ని సూచనలు రైతు పరపతిని పూర్ణముగా నాశనము చేయుచున్నది.

## విమర్శనము.

మదరాసు ప్రావిన్షియలు రైతుల సంఘము వారి తరఫున వి. రామదాసు పంతులు, విశ్వనాథదాసు, బి. జగన్నాథదాసు గార్లు క్రింది ప్రకటనను గావించిరి:—

### ఎస్టేటు ల్యాండు ఆక్టు చరిత్ర.

ఈ రాష్ట్రమున జమీందారులయొక్కయు వారి రైతులయొక్కయు హక్కులను స్పష్టముగ నిర్వచించుటకు 1908 సం॥పు మదరాసు ఎస్టేట్సు ల్యాండు శాసనమే యేర్పడినది. ఆ శాసనము గావింపబడిన రథకాలేద... ...ఒక్క సంవత్సరములోనే అందు కొన్ని లోపములు గన్పించెననియు, "హైకోర్టువారి యొక్కయు రెవిన్యూ బోర్డువారియొక్కయు తీర్పులవలన [illegible] తములైన" శాసనమందలి పెక్కు లోపములను, చిక్కులను సవరించుటకుగాను నొక సవరణ చట్టమును తెచ్చుటకు 1913 ప్రాంతమునందే ప్రభుత్వమువా రెత్నించిరనియు, ప్రస్తుత సవరణ చట్టముయొక్క "ఆదర్శములు కారణములు" వివరించుసందర్భమున ప్రభుత్వము వారంగీకరించిరి. 1914 సం॥న ... ... చాలమంది సవరణ చట్ట... ...మగూడ శాసన సభలో ప్రతిపాదించిరి. కాని మహా సంగ్రామ సంవత్సరములలో నా ప్రయత్నములు విరమింపబడెను. 1922, 1924 సం॥ములలో నీ విషయము తిరిగి బయటకు తీయబడెను. వీనిని చర్చించుటకు కొన్ని ఉపసంఘములుగూడ నేర్పరుప బడెను. 1928 సం॥న నొక సవరణ చట్టము తయారుచేయ బడెను. కాని ఎందుచేతనో అప్పటినుండి యింతవరకును, ఈ విషయమై ఎట్టి చర్యయును తీసికొనబడ లేదు. ప్రస్తుత సవరణ చట్టము మొట్టమొదట ఈ సంవత్సరం జూలై 28 తేదిన ప్రకటింపబడెను. ఆగస్టు 6 వ తేదిన అనగా ప్రకటింపబడిన ఎనిమిది రోజులలోగా, శాసన సభలో ప్రవేశపెట్టబడునని ప్రకటింపబడెను. కాని ఆ రోజున ప్రవేశపెట్టబడలేదు. అక్టోబరు మాసాంతమున తిరిగి శాసన సభ సమావేశమైనపుడు ప్రవేశపెట్టబడునని తెలియుచున్నది.

### సంపూర్ణ సవరణకు వీలులేదు.

ప్రభుత్వమువా రిపుడు ప్రకటించిన చట్టము, ప్రస్తుత శాసనముయొక్క కొన్ని సెక్షనులలో గల లోపములను సవరించుటకు మాత్రమే యుద్దేశింపబడినదిగాని, విషయమునంతను సమగ్రముగ చర్చించి, శాసనమును సంపూర్ణముగ సవరించి నిర్దుష్టముగ నొనర్చుట కుద్దేశింపబడినదిగాదు. ప్రస్తుత శాసనపు నిబంధనల ప్రకారము సవరణ చట్టమునందు చేర్చబడ... సవరించు ప్రతిపాదనలను గాని, చట్ట...బడిన సెక్షనులకైనను, చట్టమునందు ... సవరణలను సంబంధింపని సూచనలను ... ప్రతిపాదించుటకు వీలు లేదు. కనుక

ఈ చట్టము వలన శాసనమును సమగ్రముగ చదివించుట కవకాశము లేదు. జమీందారీలలోని రైతుల హక్కులను స్పష్టముగ నిర్వచించి, భోగ్యమును సంతృప్తికరముగ ఆ భూములపై నుంచుట కిది సరియైన పద్ధతి గాదు. ఈ చట్టముపైన, మన రాష్ట్రములో చాలమంది ప్రజల లాభనష్టము లాధారపడియున్నవి. ఈ రాష్ట్రమున సాగుచేయుచున్న 270 లక్షల యకరములలో 190 లక్షల యకరములు జమీందారీ పద్ధతి క్రింద నున్నవి. ప్రస్తుత శాసనము క్రింద, ఏ జమీందారీరైతు లనేక కష్టముల పాలగుచున్నారు. అట్టి కష్టములలో మరింత ముఖ్యమైన వానిని వివరించి, జమీందారీ రైతుల దుర్భర స్థితిని కొంతవరకైనను చక్కబరచుటకు ముఖ్యముగ నే యే విషయములలో సవరణ అవసరమో, సంగ్రహముగ నిచట వివరించెదము.

## శాశ్వతపు హక్కు—శిస్తు వసూలులో నిరంకుశత.

మదరాసు ఎస్టేట్సు ల్యాండు అక్టు వలన రైతులకు శాశ్వతపు హక్కును సంపాదించెనని చెప్పచుండిరి. అది నిజమేకాని, శిస్తు బాకీల వసూలు చేయుటకా శాసనమున, జమీందారుల కొసగబడిన నిరంకుశాధికారముల వలన, సదరు శాశ్వతపు హక్కు యొక్క విలువ చాలవరకు తొలగింపబడెను. భూమిపై గృహమును నిర్మించిగాని, మరేవిధముగాని, సదరు భూమియొక్క సాగుయోగ్యతను చెడగొట్టిన యెడల, రైతును తొలగించుటకు జమీందారున కధికారముగలదు. కొన్ని సందర్భములలో శిస్తుబాకీ డిక్రీలను చెల్లింపలేదను కారణముచేగూడ రైతును తొలగింపవచ్చును. ఇంతియగాక కొన్ని ఎస్టేటులలో, జమీందారులు నిర్ణయించు శిస్తు చాలా హెచ్చుగనుండుటచే నచటి రైతులకుగల కుడివారము హక్కున కేమాత్రమును విలువయుండుట లేదు, పంటలో నూటికి 50 లేక 60 వంతులు, జమీందారునకు శిస్తుగా చెల్లింపవలసియున్నచో ఆ భూములలోని రైతులకుగల జిరాయితీ హక్కు నామమాత్రముగానేయున్నది. అందుచేతనే, మదరాసు రాష్ట్రము బ్యాంకింగు విచారణ సంఘమువారు 'జమీందారీలలోని భూమి విక్రయమగుట కష్టము. అందుచే సదరు భూమికి రైతువారీ గ్రామములలోని భూమి కంటె, విలువ చాల తక్కువ' అని తమ నివేదికయందు ప్రకటించిరి.

## శిస్తు నిర్ణయము.

ఈ రాష్ట్రమున చాల జమీందారులలో అమలులోనున్న శిస్తులరేటు చాల విపరీతముగ నున్నది. జమీందారీ రైతులకుగల స్వాధీనపు హక్కువంటి విషయమును ముఖ్యముగ గమనింపవలసియున్నది. ఇట్టి పరిస్థితులకు కారణములు, చెన్నరాష్ట్రపు భూమి పన్నుల చారిత్రమున గాననగును. ఈస్టిండియా కంపెనీవారు 18 శతాబ్దాంత్యమునను 19 శతాబ్ది ఆరంభమునను పెర్మనెంటు ల్యాండు రెవిన్యూ సె[illegible]ట్ల్మెంటు గావించినపుడు రైతుల వద్దనుండి పన్నులను వసూలుచేసి ఖజానాకు పంపుటకు సౌష్టవమగు యేర్పాటుల గావించుటొక్కటియే వారి ప్రధానోద్దేశముగ నుండెను. పర్మనెంటు సెటిల్మెంటు స్కీమును పురస్కరించుకొని సృష్టింపబడిన ఈ జమీందారులు ఆయాప్రాంతములకు భూమి ఖామందులుగ పరిగణింపబడిరి. తరువాత ప్రభుత్వమువారిచే గావింపబడిన రెగ్యులేషనులు ఆ భావమును స్థిరపరచెను. ఆ యేర్పాటుల సమయమున భూముల సాగుచేసికొను రైతులకుగల హక్కులను గురించి గాని, ఆచారములగురించి గాని వారిపై విధింపబడు శిస్తులగురించిగాని ఎట్టి విచారణయును జరుగలేదు. ఆంగ్లదేశమునందలి భూస్వాములవలెనే ఈ రాష్ట్రపు జమీందారులుగూడ పరిగణింపబడిరి. స్వాధీనపుహక్కు నొసగదగు కాలపరిమాణమును గురించియు, గూడ రైతులకు తమకిష్టమగు ఏర్పాటులొనర్చుకొనుటకు జమీందారుల కధికారము లొసగబడెను. పట్టా, ముచ్చిలికాలను వ్రాసుకొనుటకును, ఆశాస్త్రీయమగు వసూళ్లను తొలగించుటకును, ఇటీవల గావింపబడిన రెగ్యులేషనులు జమీందారులకున్నవని దలంపబడిన భూస్వామ్యపు హక్కులనేమాత్రమును కదల్పలేదు. 1865 సం॥పు మదరాసు రెంటు రికవరీ అక్టుయు పట్టాముచ్చిలికాల వ్రాసికొనవలెననియు, రయితు చేసిన మరమ్మతులపై పన్ను వసూలు చేయరాదనియు, మాత్రమే విధించెను గాని, రయితులకును, భూస్వాములకును, గల ప్రధానమగు హక్కులను పరిష్కరింపలేదు. కాని కవులు గాయిదా ముగియగనే, రయితును భూమినుండి తొలగింపవచ్చుననుసరతును అమలు జరుపుటకు జమీందారునకు గల అధికారమువలన రయితు గావించిన మరమ్మతులపై పన్ను విధింపరాదను నిబంధనవలన ప్రయోజనము నశించెను. రయితును తొలగించుచో అతను గావించిన మరమ్మతునకు పరిహారము నొసగవలెనను బాధ్యతనైనను జమీందారునకు విధింపలేదు. అందువలన, భూమిని రయితుగావించిన మరమ్మతునుగూడ, జమీందారు ఎట్టి పరిహారము నొసగకయే లాగుకొనుట కవకాశ మేర్పరుపబడెను. సర్. సుబ్రహ్మణ్య అయ్యరు, సర్. ఆర్. చెన్నప్ప మొదలగు హైకోర్టు న్యాయమూర్తులు, పై నుదహరింపబడిన అభిప్రాయములు నిరాధారమైనవనియు, ఈ రాష్ట్రమున జమీందారునకు, రయితునకును నుండవలసిన సంబంధములకును, సాధారణభూస్వామికిని రయితునకును నుండు సంబంధములకును, చాలభేదముగలదనియు స్పష్టపరచియుండిరి. అందుచే హైకోర్టు న్యాయమూర్తులు జమీందారులు రయితులను భూమినుండి వెడలగొట్ట ప్రయత్నించినపుడెల్ల వారి కందుకుగల హక్కును నిరూపింపవలసినదని కోరుచు కొంతవరకీయన్యాయమును నిరోధించుటకు ప్రయత్నించిరి. జమీందారులా యధికారము నుపయోగించినను ఉపయోగింపకపోయినను, కవులు గాయిదా ముగియగనే రయితును బెదరించి యే శిస్తును హెచ్చించుటకు మాత్రము విరివిగ నుపయోగపడుచుండెను. అందుచే మదరాసు ఎస్టేటు ల్యాండు అక్టు అమలులోనికి వచ్చునప్పటికి, జమీందారీలలో నమలునందున్న శిస్తులు పోటీచే హెచ్చింపబడినవిగాని, న్యాయమైనవిగావు. రయితువారీ భూముల శిస్తులకంటె నివి చాల అధికముగ నుండుటయే ఇందుకు ప్రబల నిదర్శనము.

## అమలులోనున్న శిస్తులు న్యాయమైనవి గావు.

అయినను, ప్రస్తుత శాసనము సదరు శిస్తులు న్యాయమైనవే యను భావముతో నంగీకరించి, ఇప్పటికిని అమలు జరుపుచున్నది. అట్టి భావము కేవలము నిరాధారమైనది. 'అంతియగాక నీ శిస్తులరేటులు ఒక జమీందారీకిని మరియొక జమీందారీకిని, ఒకే జమీందారీలోనే ఒక గ్రామమునుండి మరియొక గ్రామమునకును ఒక గ్రామములోనే ఒకే తరగతి భూమికే ఒక రయితునుండి మరియొక రయితునకును భిన్నముగ నుండును, శిస్తులరేటులు, పైరును బట్టియు పంటనుబట్టియుగూడ మారుచుండును. పైరువారి శిస్తులు వారం శిస్తులు ఇప్పటికిని అమలులో నున్నవి. వారం శిస్తులను రొఖపుశిస్తులోనికి మార్చుకొనుటకు రయితుల కధికారము లేదు. అట్లు మార్చుకొందమన్నను శాసనమునందు నిర్ణయింపబడిన పద్ధతులవలన, రయితునకు న్యాయము గలుగుటసాధ్యము. అమలునందున్న రేటులెంత అన్యాయముగ నున్నను, ధరలు హెచ్చైనను కారణము వలనను ఇతరిత కారణముల వలనను 20 సంవత్సరముల కొకమారు పన్నులను నూటికి 12½ చొ॥న హెచ్చించుట శాసనమందధికార మొసగబడెను. పన్నులరేటు న్యాయముగ లేనియెడల, భూముల సర్వేషని, న్యాయమగు పన్నుల నిర్ణయించుటకు శాసనమునందు నిబంధన లేర్పరుపబడెను గాని, ఆ యధికారముల నమలు జరుపుట సామాన్యపు రైతులకేమాత్రమును సాధ్యము గాదు. రైతులందరును కలసి పనిచేసినచో నదరు నిబంధనల నమలులోనికి దేవచ్చునేగాని, ఒంటరిగ నెంత పెద్ద భూస్వామియైననుగూడ, అందుల కగు ఖర్చుల భరింప జాలడు. అట్టి సందర్భములోనైనను, సెటిల్మెంటు అఫీసరు, ప్రస్తుత మమలులో నున్న పన్నుల రేటులు న్యాయమైనవే యను నిర్ణయముపై నాధారపడి ప్రారంభింపవలెను. సరియగు రెవిన్యూ సెటిల్మెంటున కిది సంపూర్ణముగ విరుద్ధము. ఇది యిటులుండ, మదరాసు హైకోర్టులవారు కొన్ని కేసులలో నొసర్చిన తీర్పులవలన సెటిల్మెంటు అఫీసరు, పన్నుల నెన్నిగట్లైనను హెచ్చించుట కవకాశము నొసగిరి. 20 సంవత్సరముల కొకతూరి నూటికి 12½ వంతులకంటె అధికముగ పన్నును హెచ్చింపరాదను నిబంధన సెటిల్మెంటు వ్యవహారములకు వర్తింపదని వారు నిర్ణయించిరి. ఉత్తర జిల్లాలలోని కొన్ని జమీందా

# యెస్టేటు ల్యాండు చట్ట సవరణ.

## ఆంధ్రజమీందారీ రైతుల సంఘము వారి విన్నపము.

ఆంధ్ర జమీందారీ రయితుల సంఘమువారు తే 30.11.29 దిని ప్రస్తుత యెస్టేటు ల్యాండు చట్టము దేశముయొక్క క్షేమమునకు ప్రధానాంగమైనట్టియు, జమీందారులనిరంకుశత్వము క్రింద సుమారు మూడు సంవత్సరముపైగా కాలమునుండి క్రుంగి కృశీభూతులైనట్టియు రయితు కోటియొక్క ఆర్థిక క్షేమమును ప్రధానముగా దృష్టియందుంచుకొని కాలానుగతముగానున్న యెస్టేటు ల్యాండు చట్టమువల్లను ఈ రయితులు పొందుచున్న బాధలు అక్రమములును తొలగించుటకుగాను సవరణ బిల్లును తయారు చేయవలసినదిగా శ్రీయుతులు భూపతిరాజా వెంకటపతిరాజా C. I. E., కేసవరపు రామదాసు పంతులు, విశ్వనాధదాసు మహాశయా, శివాజీ బహద్దరు మునుస్వామి నాయుడు, శబ్బాప్రగడ మండేశ్వరశర్మ, అయ్యదేవర కాళేశ్వరరావు పంతులు, B. A., B. L., పొణకా పిచ్చిరెడ్డి, M. A., B. L., గార్లను ఉపసంఘముగా నియమించిరి. ఇందులో మొదటివారు ప్రధాన మంత్రులుగా నున్నందున 6 గురే సభ్యులుండిరి. ఈ ఉపసంఘ పక్షమున ప్రస్తుత జమీందారీలలోని పరిస్థితులు యెస్టేటు ల్యాండు చట్టము యెట్లు పని చేయుచున్నదియు తెల్సుకొనుటకుగాను ఒక ప్రశ్నావళి ప్రచురింపబడి దాని ప్రకారము ప్రత్యుత్తరములు యివ్వవలసినదిగా వివిధ జమీందారులకు పంపబడినవి. పిమ్మట 1930 సంగిరము జనవరి మొదటివారములో శ్రీమాన్ విశ్వనాధదాసు మహాశయా గారున్ను నేనున్ను కొవ్వూరు, రాజమహేంద్రవరము గ్రామములలో సమావేశమై అప్పటికి ప్రశ్నావళులపై వచ్చిన సంజాయిషీనికూడ యోచించి ఒక చిత్తును తయారు చేసితిమి. పిమ్మట దేశములో అపూర్వముగా విజృంభించిన రాజకీయోద్యమము వలన దీనిని గురించి హెచ్చు కృషికి అవకాశము లేకపోయినది. కాని యీ చిత్తుయొక్క నకళ్లను సభ్యులకేగాక ఆంధ్రదేశములోని కొందరు అనుభవజ్ఞులైన రైతులకున్ను ప్రముఖులకున్ను పంపి వారి సలహాలను బట్టి మార్పులను క్రొత్త విషయములు చేర్చుతూ వచ్చితిమి. 1931 జూలై 15, 16, 17 తేదులందు యీ చిత్తును పురస్కరించుకొని అధ్యక్షులు వారి యింటివద్ద విశాఖపట్టణంలో శ్రీయుత కాళేశ్వరరావు పంతులుగారు నేను సంఘాధ్యక్షులైన భూపతిరాజా వెంకటపతిరాజాగారు గంజాము విశాఖపట్నము మండలములలోని రయితు ప్రముఖులును జర్గించిన చర్చలవల్ల మరికొన్ని మార్పులను నూతన విషయములున్ను చేర్చబడినవి. పిమ్మట తే 22, 23 దిన నెల్లూరులో సమావేశమైన ఈ ఉపసంఘ సమావేశములోను ఆంధ్రజమీందారీ రయితుల సంఘపు కార్యవర్గ సభా సందర్భమున జరుపబడిన చర్చల వలనకూడ మరికొన్ని నూతనాంశములు మార్పులు చేర్చబడినవి. పైన చెప్పబడిన కృషి ఫలితముగా ప్రస్తుతము యిందులో ప్రచురింపబడుచున్న యీ సవరణల నివేదిక గంజాము మొదలుకొని చిత్తూరువర్కును గల ఆంధ్ర జమీందారులలో రయితులకుగల ముఖ్యమైన యిబ్బందులను వాటిని తొలగించుటకు చేయవలసిన సంస్కరణములనుగూర్చి ప్రబలియున్న ప్రజాభిప్రాయమును పొందుపర్చుచున్నదని నమ్ముచున్నను యీ విషయములో యిదియే ఆఖరుమాట యని యీ సంఘము వారి అభిప్రాయము కాదు. ఇంకను అవసరమైన అంశములు యేమైనను లేకున్నయెడల అట్టి వారి వలన వానిని కృతజ్ఞతా పూర్వకముగా స్వీకరింతుము. అందులకే యీ నివేదికను యిప్పుడే ప్రచురించుటకు సంకల్పించితిని. ఈ ఉపసంఘము వారి కృషి కూడ ఇంతటితో ముగియలేదు.

22 సంవత్సరములనుంచి ప్రస్తుతము తమకు వున్న యిబ్బందులు అక్రమములు నిర్బంధములు తొలగించగల బిల్లుకొరకై పరితపించుచు అందులకై ఆశించుచుండగానేదు అట్టి ఆశను నిరాశగా చేయునట్టి ఒక బిల్లును ప్రభుత్వమువారు శాసన సభలో ప్రవేశపెట్టనున్నారు. యీ కారణముల వలనకూడ రయితుల యొక్క కోర్కెలను స్పష్టపర్చగల యిట్టి నివేదికను ప్రచురణావసరము కల్గినది.

మరియు వెంకటగిరిలో జరుగబోవు ఆంధ్ర రాష్ట్రీయ జమీందారీ రయితుల మహాసభ జమీందారీ రయితుల లక్ష్యమును స్పష్టపర్చుటకు తరుణము. అందువలనకూడా యీ ప్రచురణము యెంతయు సకాలమైనది.

యీ నివేదికను తయారుచేయుటకుగాను చర్చలలో పాల్గొనియు సూచనలను చేసినట్టియు సంఘ సభ్యేతర ప్రముఖులు, (1) శ్రీయుత ఏ యస్. కృష్ణారావుపంతులుగారు (2) నెల్లూరు వెంకటామా నాయుడుగారు (3) పొణకా పట్టాభిరామరెడ్డిగారు (4) బత్తిన పెరుమాళ్లునాయుడుగారు (5) ప్రొఫెసరు యన్. జి. రంగాగారు (6) వెన్నెలకంటి అప్పారావుగారు (7) బి. అన్నాస్వామిఅయ్యర్ గారు (8) శాలా సీతారామస్వామిగారు (9) ఆల్లు కోగినాయుడుగారు (10) పూసపాటి కుమారవెంకటపతిగారు (11) పిల్లా పరదేశినాయుడుగారు (12) మారిసనర్సనగారు (13) లక్కరాజా వెంకటసుబ్బారావుగారు, నామన శాపన్నగారు, వంకాయల కామేశ్వరరావుగారు, గెల్ల కోనయ్యగారు (మునగాల) యింకను పిఠాపురం, బొబ్బిలి, కార్వేటనగరం, వెంకటగిరి, మునగాల. గోపాలపురం, ధర్మవరం, శనివారపుపేట మొదలగు అనేక జమీందారీల, రైతులున్ను మొదలగువారు వీరికిన్ని మా ప్రశ్నావళికి ప్రత్యుత్తరముగా నివేదికల పంపిన అనేక జమీందారీరైతుల సభ్యులు వారికిన్ని సంఘ పక్షమున కృతజ్ఞత తెల్పుచున్నాను.

విధేయుడు,

ఆంధ్ర జమీందారీ రయితుల సంఘము,
కొవ్వూరు,
తే 2-9-31 ది.

శ. మండేశ్వరశర్మ,
సం. కార్యదర్శి.

---

# 1 నెంబరు 1908 సంవత్సరపు యెస్టేటు ల్యాండు చట్టములో సంస్కరింపబడవలసిన అంశములు.

(1) జమీందారు ప్రభుత్వాదాయము వసూలు చేయుటకుగాను యీస్టు యిండియా కంపెనీవారి వలన నియమింపబడిన వ్యక్తి అనియు భూస్వామ్యముతో అతనికెట్టి సంబంధము లేదనియు దేశముయొక్క ఆర్థిక క్షేమమునకై జమీందారీలలోని రయితుల హక్కులను క్షేమమును కాపాడవలెననియు అందులకై 1908 సంవత్సరము 1 నెంబరు చట్టము వలనను యింతకు పూర్వమునుండియు రయితులు లోనగుచున్న యిబ్బందులు నివారణ కావలెనను దృష్టిలో ఈ చట్టము పునర్నిర్మాణము కావలెను.

### పరిమితి.

(2) యీ చట్టము గోదావరి యేజన్సీలోని వెంకటాపురం, నగూర్, తాలూకాలకు వర్తింపచేయవలెను.

### నిర్వచనములు (Definitions)

(3) "పాతబంజరు" (Old waste) అనునది రద్దు కావలెను అనగా గ్రామములో జమీందారుని స్వంతవ్యవసాయంలో వుండే భూమిని తప్ప మిగత గ్రామములోనియావత్తు భూమిన్ని లంకలుసహా రైతీ భూమిగ పరిగణింపబడవలెను. "స్వంత సేర" భూమికి (Home farm) యిప్పుడు చట్టములో వుండే నిర్వచన రద్దు కావలెను.

(4) సుమారు 50 ఎకరములుగాని, అంతకులోపునను గాని ఎస్టేటుభూమి చీలిపోయినప్పుడు యెస్టేటుగా పరిగణింపబడరాదు.

(5) "వ్యవసాయము" అను నిర్వచనములో "పశువులు మేత" (Pasture) అనునది కూడియుండవలెను.

(6) "శిస్తు ప్రథమ బాధ్యతకలది" (Rent as first charge) అను విషయము యెంతవరకు సమంజసమో ఆలోచించవలసియున్నది. సె 5. పన్ను బాకీలకై జమీందార్లు జరిగించే భూముల వేలంలో ముందుగా యీ భూములకువుండే తనఖాదార్లను తెలియపర్చుటకు బద్ధుడైయుండవలెను.

(తరువాయి 5-వ పుట చూడుము.)

జమీందారీ రైతు

1931 సెప్టెంబరు నెల తే 5 ది.

శ ని వా ర ము.

## వేంకటగిరి సభలు.

ఎట్టి ప్రతిబంధకములు కల్పింపబడినను విశ్వేశ్వరుని కృపచే వెంకటగిరి జమీందారీ రైతుసభలు జయప్రదముగ జరుగుచున్నవి. కడపజిల్లావారి అంతఃకలహములతో సుభాష్ బాబు ఆగమనము నిలచినను ఆహ్వాన సంఘమువారు అరని ఆసక్తి అకుంఠితోత్సాహములో సుభాష్ చంద్రునితో సమానులగు భారతీయ యువజన నాయకులను త్యాగమూర్తులును బొంబాయి రాష్ట్ర ప్రధాన నేతయు పార్శీకుల భూషణులు కే. యఫ్. నారీమను మహాశయుల సభలకు పిలిపించి సభలయందు ఉత్సాహ ప్రాముఖ్యతలను తరుగనీయకుండ చేయనున్నారు. కావున నారీమన్ గారి దర్శనభాగ్యమునకై అవరోధముల లెక్కింపక మండలీయులు రైతుసోదరులు విచ్చేసి సభలు జయప్రదముగ సాగించెదరని నమ్ముచున్నాము.

వెంకటగిరి సభలయందు జరుపవలసిన కార్యము గురుతరముగ నున్నది. ఎస్టేటు ల్యాండు ఆక్టునందు సవరణల గూర్చి రామదాసు పంతులు మొదలగువారికి విపుల ప్రకటనమును, మందేశ్వరశర్మగారి సవరణ రూపకమయిన చట్టమును యిందు ప్రకటించి యున్నారము. ఇప్పుడుసవరణకు రానున్న బిల్లునందు మార్పులేమియు చేయుటకు వీలులేదట! ఇక రైతు సౌకర్యమునకు తగినట్లు ప్రజలే ఒక బిల్లునునిర్మించి శాసన సభయందు ప్రవేశపెట్టునట్లు జేసి తమ బాధల నివారణ మొనర్చుకోవలసి యున్నది. ఈ ఉత్కృష్టకార్యమును వెంకటగిరి సభలు చాలావరకు నిర్వహింపవలసి యున్నవి. జమీందారునికి ఆసివిషయమైన మెట్టిలోపములుగాని జరుగకయే రైతు స్థితిచక్కబడవలయును. రైతు సమస్తభాగ్య భోగ్యములకు మూలకందమైన వ్యవసాయ స్థితి ప్రప్రథమమున చక్కబడవలయును. దానివలన వరుంబడి జాస్తియై జమీందారునికి కూడాలాభమును గూర్చుచున్నది. బ్రిటీషు గవర్నమెంటు నందు ప్రతిరైతు ననుభవించు సామాన్య పౌరహక్కుల కృషీభూతుడైన జమీందారీ రైతు నకు గూడా ప్రసాదింప బడవలయును. జమీందారు రైతు మధ్య బయలుదేరిన తగాదాలు బ్రిటిషుకోర్టులలో సంపూర్ణన్యాయముతో పరిష్కరింబడునట్లు రైతుకు ధైర్య మొసంగవలయును. స్వేచ్ఛగను గౌరవముగను జీవయాత్ర గడపదలచుకొన్న రైతును జమీందారు యేవిధముగానైనను హింసించుటకు సహాయపడు సూక్ష్మతమావకాశములను గూడ నిర్మూలించవలయును. జమీందారు తనధర్మమును తప్పినచో బలవంతపరచి, ఒత్తిడిజేసి సన్మార్గవర్తిగ జేయుశక్తి రైతుకుండవలయును. ఇట్టి ప్రధానసూత్రములతోనిండిన ఒకచట్టమును ఈసభలు తయారు చేయునని నమ్ముచున్నాము.

రౌండుటేబిలు సభలో నెమహాస్కృతో టకు కాపలాగాయులకు పిలువనిపేరంటముగ బొబ్బిలి రాజాగారు, వెంకటగిరి కుమారరాజాగారు, త్వరలో పొగవోడ నెక్కనున్నారు. అన్నిహక్కుల ననుభవించుచున్న జమీందారులే యిట్టి ఆతురతను గనబరుచుచుండ వెలుతురునే జూడనిరైతులు సభలు గావించుకొనుటకు [illegible]. కావున బెదరింపులకు నోటిమాటలకు రైతులెవ్వరును భీతిజెందక వెంకటగిరి సభలకు విచ్చేసి సుభాష్ బాబు రాని కొరతను నారీమన్‌గారు తీర్చనున్నారు కాబట్టి జయప్రదముగ జరిపెదరని తలచుచున్నాము. కష్టనష్టములకోర్చి అఖండోత్సాహముతో రేయింబవలు కార్యాచరణయందు కష్టపడుచున్న కటికనేని సోదరులను హృదయపూర్వకముగా అభినందించుచున్నాము.

---

## నెల్లూరుజిల్లాబోర్డు పంచాయతీ ఆఫీసరునియామకము.

ప్రెసిడెంటు గారి అభిమానములో కూడు కొన్న నిరంకుశము.

నెల్లూరు జిల్లా బోర్డువారు గ్రామపంచాయతీల ఆఫీసరును నియమించు లాగున గతమాసం 28 తేదీ తీర్మానించియున్నారు. ఈ తీర్మానానుగుణ్యముగ ఉద్యోగస్తుని నియమించు అధికారము ప్రెసిడెంటుకే ఒసంగబడినది. ఇప్పుడు ప్రెసిడెంటు ఆ పనియందే నిమగ్నులై యున్నట్లు తెలియుచున్నది. ఈ ఉద్యోగమునకుగా మాజిల్లాయందు అనుభవజ్ఞులగు బి. యే., బి యల్సు, నలుగురు, వెంకటగిరి వారే బి, మొలుకొందరు ఇంకాచాలామంది దరఖాస్తుల పెట్టుకొనియున్నారు. దీనికిదోడు బోర్డునందు ఉద్యోగులుగా మండలీయులనే నియమింపవలయునని గూడ బోర్డువారు శాసించియున్నారు. ధర్మమిటులుండగా ప్రెసిడెంటుగారు ప్రజాభిప్రాయమును, బోర్డుశాసనముల కాలదన్ని యిప్పుడు కాకినాడ వాస్తవ్యులు ఎఫ్. ఎ. వరకు చదివి సబ్ రిజిస్ట్రారుగా పనిచేయుచున్న ఒక వెలమ యువకునికి యీఉద్యోగ మివ్వ దలచుకొన్నట్లు తెలియుచున్నది. ఈ మండలేతరునికి ఏల ఉద్యోగ మియ్యవలయును? యీ మండల దరఖాస్తుదారుల కంటె యీ యువకు విద్యజాస్తియా అనుభవము జాస్తియా? ఇంతకు యీ కాకినాడవారు వానుగల్లు రాజాగారి బావమరుదులు. ప్రెసిడెంటు గారు కులాభిమానము బంధుత్వములకు మాత్రమే లెక్కగాని ఉద్యోగమును బయట వారికిచ్చుచో దన పక్షమువారికే జవాబు చెప జాలరు. ఈ ఉద్యోగము గ్రామముల క్షేమలాభములకుగాని ప్రెసిడెంటు గారి యిష్టులకు వసతులగల్పించుటకు గాదు. అందుచే యీ జిల్లాసంగతి తెలియని బయట వారిని యింపదూర్చరని భావించెదము. లేనిచో బోర్డును గాబోవు ఎన్నికలలో ఓటర్లకు సమాధానము చెప్పవలసిన వారగుదురు. ప్రెసిడెంటు ముందు వెనుకలు అరయుదురుగాక.

మండలీయుడు.

(3 వ పుట కొరవ)

(7) తన భూమిలో వ్యవసాయగృహము నిర్మించుటకును (Farm house) అందులోనుండి, రాయి, మట్టి, వగైరా సదరు యింటికి యింటినిమిత్తము తీసుకొనుటకున్ను గ్రామకంఠము వైశాల్యపర్చుట (Extention of village site) మున్నగు ప్రజోపయోగ కార్యములకు తన భూమిని యిచ్చుటకు రయితుకు హక్కుండవలెను. సె 11 రైతుయొక్క భూమిలోవుండే గనులు త్రవ్వుటకునే హక్కు రైతుకే అయి యుండవలెను. సె 7,

## రయితు జరాయితీ.

(8) సాగుహక్కు (Right of occupency) పొందిన భూమి వారసత్వము వగైరాలవల్ల జమీందారునకు సంక్రమించినను సదరు భూమియొక్క రైతీజరాయితీ స్వభావము మారకూడదు. సె 8.

## చెట్లహక్కు.

(9) అసలు పూర్వమందున్ను, పరమందున్ను వుండే చెట్లహక్కు యావత్తు రైతుదై యుండవలెను. సె 12.

## సముదాయక భూములు

## (Communal lands)

10. పర్మనెంటు సెటిల్‌మెంటు పూర్వము పుట్టబడిన దానివలెనే దర్కాలాను పుట్టినటు పడకలు, గట్లతో కూడిన చెర్వులు మందబయళ్లు కళ్ళములు, రుద్రభూములు, గ్రామకంఠములు మున్నగునవి యెన్నడున్ను ఎట్టి పరిస్థితులలోను జమీందార్ల స్వాధీనపర్చుకొనరాదు. ప్రతి గ్రామములోను ఆయకట్టు పరిమాణమునుబట్టి పశువులు మేతకై భూములను (Pasture lands) ఏర్పరుపబడవలెను. సె21-22-23

## నజరానాలు.

(11) భూములను రైతులకిచ్చునప్పుడు సాధ్యమైనంతవరకు నజరానాలుండరాదు.

## శిస్తులు.

(12) గింజలు ధరలనుబట్టి శిస్తు జాస్తీలను చేయుట అను సూత్రము రద్దుకావలెను. రైతుయొక్క ఆర్థికస్థితి పరిహద్దు గ్రామములోని గవర్నమెంటు రేట్లు ప్రస్తుతమున్న శిస్తురేటు యీ మూడు అంశములను బట్టి ప్రస్తుతమున్న హెచ్చురేట్లన్నియు (Inequitable and unfair) పునర్విమర్శనము చేసి తగ్గించవలెను. యీ సూత్రమునుబట్టియే గింజలరూపముగానున్న శిస్తులన్నియు నగదు రూపముగా మార్చవలయును.

## శిస్తుల వాయిదాలు.

(13) జమీందారీలలోవుండే కాలమాన స్థితిని బట్టి శిస్తు వాయిదాలు నిర్ణయింపబడవలెను. కాని యెట్టి పరిస్థితులలోను జనెవరినెలకు ముందుగా శిస్తు వాయిదా యేర్పడరాదు.

## శిస్తుచెల్లింపు స్థలములు.

(14) గ్రామములోగాని రైతుకు వీలైన 5 మైళ్లకు లోపుగావుండే సరిహద్దు ప్రదేశములోగాని శిస్తు చెల్లించే యేర్పాటు ఉండవలెను.

## జమీందార్ల యేజెంట్లు.

(15) జమీందార్లు యేర్పర్చు యేజెంట్లు పేర్లు ప్రభుత్వమువారికి తెలియపర్చిబహిరంగ పర్చవలెను. సె 67.

## పంట, అంచనా, విభాగము.

(Appraisement and division of produce)

(16) ఇది రద్దుకావలెను. విధిగా ముందుగా చెప్పబోవు ప్రకారమున నగదురూపకమైన శిస్తుల నిర్ణయము (Compulsory Settlement of rents) సె 12 వ పేరాలోని సూత్రమునుబట్టి కావలెను. సె 73-76.

## జప్తులు.

(17) చరాస్తి జప్తులు రద్దుకావలెను. సె77,110 స్థిరాస్తి జప్తు నోటీసు శాకీదారునికి స్వయంగా అమలు జరుగవలెను.

## జలాధారముల వాటి మరమ్మతులు.

(18) (ఏ.) జలాధారమును మంచి స్థితిలోనుంచి రైతు వ్యవసాయమునకు అవసరమయ్యే నీటి సప్లయి చేయవలసిన బాధ్యత జమీందారుదని స్పష్టపర్చవలెను. కలెక్టరు జలాధారమును జమీందారు బాగుచేయించవలసిందని చట్టముప్రకారము వుత్తర్వు యిచ్చిన పిమ్మటనుగూడ జమీందారు నిర్లక్ష్యము చేసినయెడల ఆయా పరిస్థితులను బట్టి రైతులు పన్నులు నిరాకరణము చేయుటకుగాని సదరు మరమ్మతుచేసి కలెక్టరుగారు ద్వారా గవర్నమెంటు పేష్కషువలెనే దానిని వెంటనే రాబట్టుకొనుటకు హక్కు వుండునట్లుగాని, యేర్పాటువుండవలెను. (బి.) గవర్నమెంటున్ను జమీందారున్ను జాయింటుగావుండబడ్డ జలాధారముల మరమ్మతుల విషయములో గవర్నమెంటువారే అట్టి మరమ్మతును చేసిపై విధముగా జమీందారువల్ల రాబట్టుకొనవలెను. (సి.) ప్రస్తుతము జమీందారీలలో కట్టడములు లేక వృధాగా పోవుచున్న వాగులు వదులు వగైరాలకు ప్రభుత్వమువారు ప్రజోపయోగమని నిమిత్తం స్వాధీనపర్చుకొని వ్యవసాయమునకు అనువగునట్లు తగునిర్మాణములను చేసి జమీందార్లకు గాని, రయితులకుగాని మామూలుగా జరుగుచున్న నీటి సప్లయి Accustomed appropriation of supply) కంటె అధికమైన దానిని ప్రభుత్వమువారిదిగా భుక్తపరచుకొనవలెను.

డీ. భూస్వామిచే జలాధారము యేర్పర్చబడక యేటినీళ్లు వృధాగా పోవుచున్నప్పుడు ఏటిప్రక్కన భూములుగల రైతులు సదరు నీటిని వుపయోగపర్చుకొనుటకు జమీందారు ఆక్షేపించకూడదు. ఇందుకు ఏ విధమైన నీటితీర్వను కోరకూడదు. కాని యిది అశాశ్వతమైనదిగను, యేదైన జలాశయము నిర్మింపబడిన వెంటనే అంతరింపబడినదిగ నుండవలెను.

(ఈ.) నీటిసప్లయికిమించి ఒక జలాధారము క్రింద నున్న ఆయకట్టును జమీందారు హెచ్చించరాదు. ఈ విషయములో ఋజువు భారము జమీందారునిదే అయియుండవలెను.

## శిస్తును కాపుచేయుట, మాపుచేయుట.

(Remission and suspension of rents)

(19) శ్రీమాన్ విశ్వనాథదాస్ మహాశయోగారు, శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లుయొక్క సూత్రము ననుసరించి కాలమానము యొక్క ప్రాతికూల్యము వలనగాని జమీందారు తన బాధ్యతను నెరవేర్చని కారణమువలనగాని పంటలు పోయినప్పుడు శిస్తును మాపుచేయుట అనుకూల సమయము వచ్చువరకును కాపుదలచేయుట జరగవలెను.

## భూములను విభజించుట, పట్టాలను మార్పుదల చేయుట.

(20) భూములను సాధ్యమైనంతవరకు అనార్థికపు విభాగములుగా (Uneconomic holdings) తగ్గించకుండ చూడవలెను. దాని విక్రయ పత్రాల మూలముగా భూములు అన్యాక్రాంతమైనప్పుడు సదరు అన్యాక్రాంతము చేయబడినట్లు జమీందారునకు తెల్పబడిన తేదీ లగాయతు ట్రాన్సఫరు దారుని యొక్కయు అతని పూర్వునియొక్కయు బాధ్యతను రద్దు చేయ బడవలెను. ఈ అంశమునకు సంబంధించిన అక్రమము యించుమించు ప్రతి జమీందారీలోను జరుగుచున్నట్లు మాకు తెలియవచ్చినందున దీనినిగూర్చి కట్టుబాటు అవసరము.

## సర్వేసెటల్‌మెంటు, హక్కులు రికార్డును తయారుచేయుట

(Survey settlement and record of rights)

(21) యీ మూడును విధిగా జరుగవలెను. జమీందారునకున్ను రయితునకున్ను సర్వే హెచ్చుతగులును బట్టి శిస్తు సవరించబడవలెను అని వ్రాతమూలకమైన వడంబడికలు వున్నచో తప్ప యీ సర్వేలో జరిగే మార్పుదలలును బట్టి శిస్తు మార్పుదల కాకూడదు. 12 వ పేరాలో చెప్పబడిన సూత్రము ప్రకారము ప్రస్తుత జమీందారీలలోనున్న హెచ్చురేట్లన్నియు పునర్విమర్శము కావలెను. భూమియొక్క హక్కు బాధ్యతలు మున్నగునవి తెల్పు రిజిష్టరు ప్రతి పట్టా భూమికిన్ని పుట్టవలెను. ఇట్టి యేర్పాటు జరుగుచున్న కాలములో ఆఫీసరుతోపాటు రైతు ప్రతినిధి జమీందారు ప్రతినిధికూడా వుండి అన్ని విషయములను సహకారము చేయుటకు అవకాశము నుండవలెను. ఈ గ్రంథము యావత్తు పార్టీలకు ముందుగా తెలియపర్చి విచారించి జిల్లా న్యాయాధిపతి స్థిరపర్చవలెను.

### రైతు భూమి కవులుకిచ్చుట.

(22) రైతు భూమి కవులుకిచ్చు రైతులను వనూలు చేయు శిస్తుకు తగు వడ్డీని యివ్వవలెను. (ఇది కొందరు అభిప్రాయము మాత్రమే.

### అడవులు.

(23) జమీందారీలలోని అడవులు కంచెలు పోరంబోకులు మున్నగు వానియందు రైతులకు గల పశువులు మేత, కట్టెలు వ్యవసాయపు పని ముట్లను ఉచితముగా తెచ్చుకొనుట మున్నగు హక్కులు ప్రకటనము చేయవలెను. ఇట్టి అనాధ పశు భూములు అధికముగా గల జమీందారీలలో స్వాధ్య పత్రికము రీత్యా వర్తనాల క్రింద నిర్ణీతము కావలెను. ఇందుకు జమీందార్లు యెట్టి ఫలమున్న కోరరాదు.

### విధానము (Procedure)

(24) యీ చట్టము క్రింద వచ్చే ముఖ్య అంశములన్నియు విచారించుటకు సివిల్ కోర్టులకున్ను సామాన్య విషయములు రెవిన్యూ కోర్టులకున్ను విచారించుటకు అధికారముండవలెను. ఈ ఉభయ న్యాయస్థానములు వారున్ను పాశ్చాత్యదేశముల లోని సంచార న్యాయస్థానముల పద్ధతి నవలంబించి రైతుల గ్రామములలోనే విచారణ జరిగించుట న్యాయమునకున్ను రైతునకున్ను వ్యవసాయమున కున్ను క్షేమకరము. యీ చట్టముక్రింద వచ్చే చర్యలలో స్టాంపు డ్యూటీ బహు స్వల్పముగా నుండవలెను.

### గ్రామ క్షేమమునుగూర్చి జమీందారు నకు గల బాధ్యత.

(25) జమీందారు గ్రామములో షాలీవా వసూలు చేయు శిస్తులో వుండే ప్రతి రూపాయకు 1 అణా చొప్పున గ్రామముయొక్క "క్షేమనిధి" (Welfare fund) గా చెల్లించవలెను. సదరు నిధి పంచాయితీలు సరిగా పనిచేయుచున్న పంచాయతీల కుగాని లేనిచోట్ల తాలూకాబోర్డులకుగాని సదరు ప్రత్యేక నిధులుగా వశపర్చబడవలెను.

---

## వెంకటగిరి సభల నిరోధము.

జమీందారీరయితు సోదరులారా!

వెంకటగిరిలో యీనెల తే 8, 9, దుల లోజరుగనున్న సభలకు రాకూడదనియు ఆహ్వానసంఘములో చేరి టిక్కెట్లుకొనకూడదనియు, అట్లువ్యతిరేకించికొన్న వారికి తగుమైన శాంతి చేయించెదమనియు బెదరించుచున్నారు. వెంకటగిరిలో సభలు జరుగకుండా గలభాలు చేయించుతామని యు సభలకు వచ్చిన వారందరు గలభాలను యెదుర్కొన వలసి వచ్చుననియు యింకాయీలాటిభయంకరపు మాటలతో రైతులను బెదరించుచుండే విషయము నాకు నూ తెలుసును. న్యాయసమ్మతమయిన సభలు మనముజరుపుకోబోవుచుంటే అచ్చట జరుగ నివ్వకుండా జేయుగలరా! వీరు? వారిని, మనలను, ఉభయులను పాలించు నట్టి బ్రిటీషు ప్రభుత్వ మొకటున్నదని, యెల్లరు జ్ఞప్తియందుంచుకొనవలెను, యెల్ల కాలము,వీరు పెట్టుబాధలకు ఓర్చుకొని పూరకవుంటేసరి,లేక మన బాధలను చర్చించుకొని వాటినినివారించుకొనుటకుమనము సమావేశ మౌతూవుంటే యీసమావేశ మునకు అడ్డంకులు కలిగించుటయా? బ్రిటీషు ప్రభుత్వము సయితము కాంగ్రెసు వారిని సభలు జరుపుకొనుటకు అనుమతి నిచ్చిన యీదినములలో అటుపాలించే ప్రభువులాకాదు యిటువాలింబడేరయితు లా? కాదు. యింతకంటేపెద్ద, అంతకంటే చిన్న అయిన యీమెడాబడి పరిపాలకుల గు జమీందార్లు యేలాగు మన సభలు జరుగనివ్వరోతెలచుకుంటేవరిహాసాస్పదము గా వున్నది. బ్రిటీషు గవర్నమెంటు అండ తోకులుకు చుండేవీరు సదరు గవర్నమెంటు దనిన్ని మరచినట్లున్నది. నిజముగా మరచిన యెడల తగు దండనప్రభుత్వము వారేచేయ గలరు. గానరయితు సోదరులారా?

యీ బాటీయాకుచప్పుడులకు భయపడ వద్దు. యీబడాయీలకు వెరువవద్దు బ్రతికి యు జీవచ్ఛవములవలెనున్నమన బాధలను చర్చించుకొని న్యాయమైనట్టి మార్గముల ద్వారా మనబాధలను నివారించుకొనుటకు ప్రయత్నించవలెను.

గాన మీరెల్లరు సభకువచ్చి సభను జయప్రదమగునట్లు జేయుదురని ప్రార్థించుచున్నాను.

ఇదియే ఆహ్వానముగాభావించి యీ వన్నంది రయితులు దయచేసి సభలను జయప్రదముగా జరిపించుదురని ప్రార్థించుచున్నాను.

బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి.

---

(8 వ పుట తరువాయి)

పోవలెను. యీ చెర్వుకు రెండు గండ్లు పడియున్నవి. కట్టు బలిష్ఠమై పక్కనోడల వెంబడికే మనుష్యులు పోను భయపడే స్థితిలోయున్నది. యీ చెర్వులో నీళ్ళు నింపుకునే సదుపాయమేమైనా వున్నదా చనువరులే యూహించుకొనవలెను.

#### శిస్తు వసూలులో జులుం.

యిట్టి చెరువుల క్రింద యీ రైతులు యేమి కష్టించి ఫలింపు చేశేది? యకరా 1-కి రూ. 10, 9, 8, 7. రూపాయల రేట్లుఅయివున్నది. గ్రామ బేరీజు రూ. 8000 లు. శిస్తు వసూలు ఫిబ్రవరి నెలలగాయతు యీ దినంవరకు రయితులను వదలక నిర్బంధములు జేసుతున్నారు. ఆర్థికదురవస్థ యీ రయితులను పీల్చి పిప్పిచేయుచున్న రోజులలో శిస్తులు వసూలుగాక డిక్రీలు అములు నెరవేర్చడం మరీ ఘోరమైయున్నది. యీ ఘోరవిపత్తులలోనుండి రయితులను కాపాడువారు యెవరున్నారు? విత్తనాలు భూమిలో వేసి వదిమొదలు ఆకాశమువంకచూచి భగవంతుడాయని మొలుగెత్తి యేడ్చుచున్నాము. మా కష్టములను బాపుశాగు లేరు. యిప్పటికే కొంతమంది యిండ్లు భూములను వదలి బస్తీలు చేరినారు. పెద్ద రయితులు మాత్రం యీ బస్తీలుచేరి బ్రతుకలేక అన్నితంటాలు పడుతూ రక్తము మాంసము పీల్చివేసిన మా జమీందార్ల హస్తముల నుండి వదలించుకోలేక తెల్యములయి కొవ పూవిరిచే గుటకలుమింగుతూ కనిపెట్టుకొని యున్నారు. యిప్పటికైనా శ్రీ శ్రీ దివాన్‌జీగారు మా చవిటిభూములనున్ను మా నీటివసతులనున్ను మాకువేసేయుండు రేట్లనున్ను కనులారవీక్షించి హంసాయీ గ్రామాదులుగా యుండు దేవస్థానంవారి చెర్వులనున్ను, రేట్లనున్ను, విచారించి మాకు తగు సహాయం చేయని యెడల యీ రయితులున్ను, యీ గ్రామము లలోనుండి బాధలు పడలేక గవర్నమెంటు వారి గ్రామాదులకైనను దేవస్థానంవారి గ్రామాదులకైననుపోయి వారిని ఆశ్రయించి బ్రతుకులెస్సయని వెళ్లి పోతలచియున్నారని మా వేంకటగిరి సంస్థానము నకు విన్నవించుకుంటున్నాము.

చేనిగుంట గ్రామరయితు.

(3 వ పుట తరువాత)

కులలో, సెటిల్మెంటు వ్యవహారములలో హెచ్చింపబడిన మొత్తమును, ధాన్యపు శిస్తును కొల్లమునకు మార్చుకొనుట కవలంబించిన పద్ధతుల వలనను, కొన్ని మున్సిఫులలో పన్నులు నూటికి 200 పాళ్ళవరకు కూడ హెచ్చింపబడెను.

ఈ విషయములలో క్రొత్త చట్టమిప్పటికంటె అసంతృప్తికరముగా వ్యవహారముల నేమాత్రమును వ్యవహరింప చలపెట్టలేదు. అంతియుగాక, శిస్తు పన్ను, పాలస్తు ఫీజులు, నీటి నుపయోగించుకొనినందులకు మరికొన్ని అస్పష్టమగు రుసుములు మొదలగువానినిగూడ శిస్తుల జాబితాలో చేర్చి పన్నును అప్పటికంటెను ద్విగుణ మొనర్చెను. అక్రమముగ హెచ్చుపన్నులను తగ్గించుటకు లొనర్చుటకు గట్టి ఉపాయములను కల్పింపలేదు. మరియు పై పన్ను విధింపకుండ చేయు విషయమున ఇదివరకున్న గోడుకూడ ఈ చట్టమువలన చెడును. మరియు తీయుటకు జమీందారీ స్వల్ప మొత్తము చెల్లించినగూడ హెచ్చు పన్ను విధించుటకు రైతుతో ఒడంబడిక చేయుటకు ఈ చట్టమునందు అవకాశ మొసగబడెను. ఇట్టి యొడంబడికకు కలెక్టరుయొక్క అనుమతి యుండవలెనను నిబంధన రైతునకు ఆచరణలో నిజముగ రక్షణముగ నుండజాలదు. ఈ నిబంధనను సులభముగ రైతునకు నష్టకరముగ నడుపు జరుపవచ్చును. ఇది యటుండ, ప్రస్తుతము సివిలు కోర్టులో దావావలన మాత్రమే పన్నును హెచ్చించుటకు గల అవకాశమును తొలగించి, పిటీషను వలన పన్నుల హెచ్చించుటకీ చట్టమవకాశ మొసగుచున్నది. ఇందువలన జమీందారులు శాసనములోని 30 వ సెక్షనును చాల సులభముగ నుపయోగించుకొనగలరు.

## పన్నుల ముజరా.

అనావృష్టివలనగాని అతివృష్టివలనగాని పైరులు పూర్తిగా నశించిపోయినప్పటికిని ఆ వత్సరపు శిస్తును మాఫుచేయుమని కోరుటకు జమీందారీ రైతునకు వీలులేదు. రైతువారీ ప్రాంతములలోని రైతులకు గూడ శాసనమునందు ఇట్టి హక్కు లేదను విషయము నిజమే కాని, అట్టి పరిస్థితులలో శిస్తును మాఫు చేయుటకు, ప్రభుత్వమువారు స్పష్టమగు ఉత్తరువులను, నిబంధనలను ఏర్పరచి యున్నారు, జమీందారీ రైతులకు గల పై నుదహరించిన అన్యాయమును, భూమివిచారణ సంఘమువారు స్పష్టముగ వెల్లడిచేసి ఆ యక్రమమును పరిహరింపవలసి యున్నదని ప్రకటించిరి. అయినను అంత ముఖ్యమగు విషయమును గురించిగూడ ఈ చట్టమునందు రైతుల కెట్టి సౌకర్యమును గనుపించదు.

## ఇరిగేషను సౌకర్యములు రైతుల యిక్కట్టులు.

జమీందారీ ఇరిగేషను పర్యవేక్షణక్రింద నీటిపారుదల సౌకర్యములనందు భూములకు నీటి తీరువను చెల్లించు జమీందారు రైతులు, సదరు ఇరిగేషను పనులను మంచిస్థితియందుంచునటుల జమీందారులను నిర్బంధింపజాలరు. ఇరిగేషను పనులకు మరమ్మతు లోపముచే, భూములకు నీరుపారుదల సరిగా లేని కారణముచే పైరులు పాడైనపుడు, నీటి తీరువను చెల్లింప నిరాకరించుటకైనను రైతులకు వీలులేదు. ఇరిగేషను పనులు శాశ్వత శైథిల్యము నందిన కారణముచే, పన్నును తగ్గింపగోరుటకు రైతున కధికార మొసగబడెనుగాని దానిని అమలు జరుపుకొనుట రైతులకు దుస్సాధ్యముగ నొనర్పబడెను. రెవిన్యూ అధికారుల ద్వారా అట్టి మరమ్మతులు పూర్తిచేయించుకొనవచ్చునను అవకాశ మాచరణలో కేవలము నిరుపయోగముగ నున్నది. అట్టి మరమ్మతులకగు వ్యయమును ముందుగా రైతులు చెల్లించుకొనవలెను. తరువాత నది జమీందారునుండి రాబట్టబడును. కాని ముందుగా నా మొత్తమును చెల్లించుటకుగాని, మరమ్మతు పూర్తిచేయుటకు రైతులందరు గలియుటగాని, ఆచరణలో సుసాధ్యమగు విషయముగాదు.

మరమ్మతునకగు ఖర్చును మొదటనే, జమీందారు నుండి వసూలు చేయుటకీ సవరణచట్టమున కలెక్టరున కధికార మొసగబడెను. కాని ఇందు చేర్పబడిన షరతులవలన పరిస్థితులింకను అసంతృప్తికరముగనే యున్నవి. మరమ్మతు అవసరమని పిటీషను పెట్టు రైతు ముందుగా రు 200 లను హామీగా జమకట్టవలెననియు మరమ్మతుయొక్క ఆవశ్యకత పూర్తిగా ఋజువు కేయనియెడల సదరు మొత్తమును ప్రభుత్వమువారు లాగుకొనెదరనియు షరతుల నేర్పరచుటచే సామాన్యపు రైతు ఈ అయధికారము నుపయోగించుకొనజాలక పోవుటయేగాక ఉపయోగించుకొన ప్రయత్నించినను బలవంతుడగు జమీందారునితో పాటిచేసి నెగ్గగలుగుట దుస్సాధ్యము.

## ఆచారసిద్ధమగు హక్కులు.

ఎస్టేటు బంజరుభూములలో పశువులను మేపుకొనుటకు ఎస్టేటు అడవులలోనుండి పచ్చిఆకు ఎరువులు, పనిముట్లకు కలప వంటచెరకు మొదలగు చిరకాలముగా వచ్చుచున్న ఆచారసిద్ధములగు హక్కులను, మదరాసు ఎస్టేటుల ల్యాండు ఆక్టు నందంగీకరింపబడలేదు. ఇటీవల చాలమంది జమీందారులు, ఈ హక్కులను నిరోధించుచు, రైతులను నిర్బంధించి, అక్రమమగు తమ కోర్కెలకు లొంగకేసికొనుటకుగాను వారిని నిర్బంధపరచుచున్నారు. ఈ విషయమున, ప్రస్తుత చట్టము వ్యవహారముల నేమాత్రమును సంస్కరింపలేదు సరిగదా, ఈ హక్కులను అనుభవించుటకు రైతులపై కొన్ని క్రొత్తరుసుములనుగూడ విధించుచున్నది.

## నజరానాలు.

రాయితీ భూమిని రైతునకు మొట్టమొదట నొసగినపుడును వాయిదా ముగిసిన పిదప తిరిగి కవులకిచ్చునపుడును, జమీందారు తన యిష్టము వచ్చినంత నజరానా వసూలు చేసికొనుట కవకాశము గలదు. ఆ మొత్తముల కెట్టి పరిమితియును లేదు. కొన్ని సమయములలో, పోటీ వేలము ద్వారాగూడ జిరాయితీ హక్కును విక్రయించవచ్చును. అంతియగాక దానితోపాటు భూమి శిస్తునుగూడ హెచ్చింపవచ్చును.

ప్రాత బంజరుభూములలో జిరాయితీ హక్కును సంపాదించుటకు రెండేండ్ల శిస్తుకంటె ముందుగా హెచ్చు మొత్తము చెల్లింపరాదని శాసనమునందొక షరతు విధించుచు సాగుభూముల సందర్భమున జమీందారుల స్వేచ్ఛను వదలివేయుట పరస్పర విరుద్ధముగ నున్నది.

రాయితీ భూమిని స్వాధీనము చేసికొనినపుడు, నజరానాను తరువాత వాయిదాలమీద చెల్లింప వచ్చునను కంట్రాక్టు పద్ధతిని ప్రస్తుత శాసనము నిషేధించెను. కాని ఈ సవరణచట్ట మట్టి కంట్రాక్టులను చట్టసమ్మతముగ నొనర్చుచున్నది. ఇందువలన, ఎంత మొత్తమునైనను జిరాయితీ తీసుకొనవలెనను ఆతురతలో రైతులు జమీందారునకు ఋణపాశములయందు పడిపోయెదరు. రైతునకు వ్యవసాయములో నచ్చు ఫలసాయ మెంతయైనను సదరు ఋణము వడ్డీకి సరిపోక పోవచ్చును, ఇట్టి పరిస్థితులు మిక్కిలి అవాంఛనీయము.

## కమతము భూములు, ప్రాతబంజరులు.

కొన్ని భూములను జమీందా రెప్పుడును సాగుచేసి యుండకపోయినను ఇకమీద సాగుచేయ తలంచె ఏ మాత్రమును లేకపోయినను గూడ జమీందారుయొక్క స్వంత (కమతము) భూములను పేరుపెట్టి పోటీరేటులమీద రైతులకు కవులున కొసగబడుచున్న భూములింకను చాలగలవు. అమలులో నున్న శాసనమున నొసగబడిన వ్యాఖ్యానములవలన, కమతము భూములుగాని, పణ్ణాయి భూములుగాని భూము లెన్నియో జమీందారుని స్వంతభూమిగ నిర్వచింపబడెను. ఇదియునుగాక, ప్రాతబంజరు అను నిర్వచనమును తొలగింపవలెను.

ఈ చట్టము రైతుల స్థితి నభివృద్ధి పరచుటకు మారు చాల భూములను క్రొత్తగా జమీందారుని, కమతము భూమియొనికిని, ప్రాత బంజరులొనికినిగల గాయితీభూమియొక్క విస్తీర్ణమును తగ్గించి రైతుల స్థితి నదివరకు కంటెను దుర్భర మొనర్చుచున్నది. మదరాసు హైకోర్టువారిచేతను, ఒక కేసులో ప్రివీకౌన్సిలువారి తీర్పు ప్రకారమును, రాయితీ భూములుగ నిర్వచింపబడిన లంక భూములు, ఇపుడీ చట్టమువలన కొంతవరకు ప్రాతబంజరు భూములలో చేర్పబడనున్నవి. మరికొన్ని లంకభూములు రాయితీ భూముల లిస్టునుండి తొలగింపబడుటచే, జమీందారుల స్వంత భూములుగ నొనర్పబడ నున్నవి. ఇట్టి చర్య ఏ విధముగ సమర్థింపబడదగినది గాదు.

## శిస్తు వసూళ్లు.

ప్రతి సంవత్సరము శిస్తు వసూళ్లు నిల్వ బాకీల తీర్మానమునందలి న్యాయాన్యాయములును, వసూలు చేయుటయందు వహింపబడు పద్ధతుల శాస్త్రీయాశాస్త్రీయములు చాలవరకు, జమీ ఉద్యోగుల ఇష్టాయిష్టములపై ఆధారపడి యుండును. వీరు అత్యల్పమగు వేతనములపై నియమింపబడి యుందురు. జమీందారులు వీరిని తమ ఇష్టము వచ్చినపుడు నియమింతురు, ఆగ్రహము వచ్చినపుడు తొలగించుచుందురు. వీరి మూలమును, సంకోచరహితులును అగు వారి కీ పదవులను నియమించి, శిస్తు వసూలు చేయుటకు గల తీవ్రమగు అధికారములను వారిచేతిలో నుంచినయెడల ఇక రైతులయవస్థను చెప్పనక్కరలేదు. ధాన్యపు మక్తాపద్ధతిని, పాలుపద్ధతిని, రైతు శిస్తు చెల్లింపవలసిన సందర్భములలో చెల్లింపవలసిన ధాన్యపు మొత్తమును గురించి వివాదము లున్నపుడుగూడ అనివార్యముగ జమీందారుని శిస్తుకొరకు జప్తు అధికారము నెడల జరుపబడుచున్న నిదర్శనములు తరుచుగ గనుపించుచున్నవి. ఇట్టి అధికారములవలన చాల చిక్కులను కొన్ని సమయములలో కొట్లాటలనుగూడ సంభవించుచున్నవి. ఈ విషయమున, రైతువారీ రైతుయొక్క స్థితి అట్టి అశాస్త్రీయమగు తొందరలు లేకుండ చాల మెరుగుగ నున్నది. శాస్త్రీయాధికారము లేని ఎన్నియో బాకీలను పట్టా భూమిపై జమీందారు విధింపవచ్చునను భయము వలనను, రైతునకుగూడ దెలియజేయకయే, ఏ విధమగు బహిరంగ ప్రకటనయును లేకుండ, జమీందారీ భూమిని, శిస్తు బాకీలకేగ వేలము వేయవచ్చునను భయమువలనను, జమీందారీ రైతులకు ఆర్థిక సౌకర్యముల నేర్పరచుటకుగాని, సహకార భూమి తనఖా బ్యాంకుల నేర్పరచుటకుగాని చాల భయపడుచున్నారు.

కొన్ని విషయములలో ప్రస్తుతము జమీందారునకు గల అధికారముల నీ నూతన చట్టము ఇంకను అభివృద్ధి పరచుచు రైతుల స్థితి నింకను దుస్సహ మొనర్చుచున్నది. శిస్తు బాకీ వసూలు నిమిత్తము, పట్టాభూమిని జప్తు చేయుటకు జమీందారున కధికారమొసగుట కీ చట్టమున గావింపబడిన క్రొత్త సూచనవలన, ఇదివరకే అంతమాత్రముగనున్న జమీందారీ రైతుయొక్క పరపతిని అసలే నిర్మూలించుచున్నది. ఇందువలన, రైతు, ఇంకను ఎక్కుడు నిరంకుశ వర్తకులకు గురి గావలసివచ్చును. భూస్వామికి జప్తు అధికారమొసగుట, ఆంగ్లదేశపు మధ్యకాలపు శాసనములనుండి అనుకరింపబడినది. అది కాలపు అటవికత్వమునకు చిహ్నమగు నీ యధికారము నిపుడు మన దేశమునకు దెచ్చిపెట్టుట కేవల మనావశ్యకము. ఇట్టి యధికారమును జమీందారు లిదివరకు చాల దుర్వినియోగ మొనర్చిరి. అందుచే దానిని పూర్తిగా తొలగింపవలెను.

## విచారణాధికారము.

ఇదివరకు ప్రకారము మొనర్చునుండు, కలెక్టరులకు శిస్తు దావాల విచారణచేయు నధికారము నొసగుట రైతులకు చాల సౌకర్యము. జమీందారులకు దావాలకాతా, ఉద్యోగులు, పెద్ద సెంటు న్యాయవాదులు నుందురు. అట్టి సౌకర్యములు లేని రయితులు నాయుడా ప్రదేశములకు పోవుటకును న్యాయవాదులను పెట్టుకొనుటకును, నానా మొత్తముకంటె హెచ్చుయెత్తు వ్యయముల పాలుగావలసి యుండును. ఇట్టి దావాలను విచారణ చేయుటకు జిల్లా మునసబు వంటి గల న్యాయాధికారులతో, స్మాలుకాజ్ కోర్టువంటి, స్థిరమగు కోర్టుల నేర్పరుపవలెను. ల్యాండు కోర్టుల పద్ధతి నీ సందర్భమున ప్రభుత్వము వారాలోచించి చూడవచ్చును.

ప్రభుత్వమువారిచే నిదివరకు నియమింపబడిన పెక్కు కమిటీలు, ప్రస్తుతమున్న ఏర్పాటుల సవరింపవలెనని శిఫార్సు చేసినను, బిల్లునందట్టి సవరణ ఏదియు సూచింపబడలేదు.

## సరియగు జిరాయితీ చట్టముయొక్క అవశ్యకత.

వ్యవసాయకులకు భూమిపై గల స్వాధీనపు హక్కు ఏర్పాటులకును, వ్యవసాయ పరిశ్రమాభివృద్ధికిని చాల సన్నిహితమగు సంబంధము గలదు. ప్రస్తుత మీ దేశమున నమలులోనున్న జమీందారు పద్ధతి చాల పురాతనమైనది. అది రైతుల ఆర్థికాభివృద్ధి కనుకూలమైనది గాదు. 1802 సంగ్రపు జమీందారు ఊహింపబడిన వ్యక్తిగాని, యదార్థము గాదు. రెవిన్యూ వసూళ్లకొరకా కాలపు వర్తక సంఘ మీ జమీందారుల సృష్టించెను. ఈ పద్ధతి, కోట్లకొలది సాధారణ రయితుల ఆర్థికాభివృద్ధికిని, ప్రబల శత్రువుగ నున్నదనుట నిర్వివాదము, శాశ్వత సెటిల్మెంటుయొక్క దుష్ఫలితముల గురించి సర్ జాన్ షోరు వంటివారు తెలిపిన జోస్యము యదార్థమైనది. అధికాధిక ఆర్థికతరంగ సంఘటనలలో కొట్టుకొనిపోవక నిలచియుండ గోరునెడల, జమీందారులు దేశీయార్థికాభివృద్ధికి యేదో యొక విధముగ తోడ్పడవలెను.

## చట్టము నుపసంహరించుకొనుడు.

కనుక మదరాసు ప్రభుత్వమువా రిపుడు మదరాసు ఎస్టేటుల ల్యాండు ఆక్టునందలి కొన్ని సెక్షనుల మాత్రమే సవరించుటగా నిపుడు ప్రారంభించిన "సెంసస్" శాసననిర్మాణము విషమభూయిష్టమై యున్న ప్రస్తుత పరిస్థితుల అవశ్యకతల సేమాత్రమును చాలదు. రైతులలో అసంతృప్తి తీవ్రముగ వ్యాపించుచున్నది. దానితోపాటు జమీందారీ శాశ్వత సెటిల్మెంటు పద్ధతిగూడ రద్దు చేయవలెనను ఆందోళనము బలవత్తరమగుచున్నది. కనుక ప్రభుత్వము వారు జమీందారు లిపుడు వసూలు చేయుచున్న విపరీతమగు శిస్తుల తగ్గించియును ఇతర విధములగు ఆర్థిక సౌకర్యముల నేర్పరచియును రైతుల ఆర్థిక స్థితి నభివృద్ధిపరచుటకు వెంటనే చర్య తీసుకొనవలెను, అట్టి సమగ్రమగు చట్టమును దెచ్చుటకిది సమయముగాదని మా యభిప్రాయము. అందుచే క్రొత్త రాజకీయ సంస్కరణల క్రింద శాసనసభ పునర్నిర్మితమగు వరకు నీ చట్టమును వదలుకొనవలెనని ప్రభుత్వమువారిని గోరుచున్నాము. అటులగాక ప్రభుత్వమువారీ చట్టమును శాసనముగ నొనర్చుటకు పట్టుబట్టుచో అధికారేతర సభ్యులు కొందరు సమగ్రమగు జిరాయితీ చట్టమును దెచ్చుచు ఉపసంఘమునకే తమ చట్టమునుగూడ పంపబడునటుల చేయవలసి వచ్చును, అట్టి పరిస్థితుల గలుగజేయుట మంచిదిగాదు. కనుక ప్రభుత్వమువా రిపుడీ చట్టమును వదలిచేసి ఆ భాగమును రాబోవు రాజకీయసంస్కరణలలో నేర్పడు శాసనసభకు వదలివేయవలెను.

---

## రైతులు గ్రామత్యాగము చేయనుండుట.

అండగుండాల చేనిగుంట గ్రామములనుండి.

మాకు కలిగియుండు కష్టనష్టములు యీ రైతు పత్రిక ప్రకటించురోజులలో కొంతవరకు పాఠక మహాశయులకు విన్నవించియున్నాను. ప్రస్తుత కష్టములు మాత్రం మెరుకపరచెదను. మా చెర్వులకు వచ్చు అడవి వరవలు తిరుపతి దేవస్థానం వారు వారి గ్రామాదులు అనగా పులివెల్లం కారిపాక గ్రామచెర్వులకట్టలు బాగా బలపరచి వారిచెర్వులకు త్రిప్పుకొనిమంచి వర్షములు వర్షించునప్పుడు ఆ చెర్వులకట్లులు వదలివేయుదురు. ఆ నీరు యీ గ్రామ చెర్వులమీదబడి బొత్తుగా కట్టలులేక బొమ్మరింటి కట్టలవలెయుండు యీ చెర్వులు గండ్లుపడి బొత్తుగా నీరేలేని స్థితులు యేర్పడినవి. (మాలగుంట) అను చెర్వు 3 గండ్లు పడియున్నది. (పెద్దచెర్వు)అను చెర్వు కొనకట్టలు బొత్తుగా కొట్టుకొని పోయియున్నవి. చినచెర్వుకు అసలుకట్టయే లేక నీళ్లునింపుకొనుటకు ఏలులేక పాటిక పరక చెర్వుకే నిలిచి తనంతట తూములు కల్లులు పోడులైయున్నందున వాటిగుండా ప్రవహించుచునేయున్నవి. యీ చెర్వును మొగము చూచువారలేలేరు. (వడగ చేరి చెర్వు) యీ చెర్వు ఎగుడల యేకు చెర్వుల నీళ్ళు యీ చెర్వు మీదనే వచ్చి వెళ్లి

(కొరవను 6-వ పుట చూడుడు.)

సంపాదకుడు, ప్రకాశకుడు:— నెల్లూరు వెంకటాద్రినాయుడు; రామకృష్ణ ముద్రాక్షరశాలలో మన్నేపల్లి రామకృష్ణరావుగారిచే ముద్రితము, నెల్లూరు.